# ఎందు కిట్లాగ జరిగింది!





శేఖర్ నిద్రలేవటం చూసి లలిత వంట గదిలో కాఫీ కోసం పాలు వేడిచేస్తోంది. శేఖర్ మొహం తుడుచుకుని గుమ్మందగ్గర నిలబడి "ఇవేళ మమతస్తోంది సాయంత్రం మమతని చూడటానికి పెళ్ళివారొస్తారు ఇల్లు సర్ది ఉంచు." అనేసి డ్రాయింగ్ రూమ్‌లోకి వెళ్ళిపోయాడు. ఎంతో అవసరం ఉంటే తప్ప అతడు లలితతో మాట్లాడడు. మమత వస్తోందని మొన్న అతడు ట్రంకాల్ చేస్తుంటే వినటం వలన తెలిసింది కానీ, పెళ్ళివారు వస్తారని తెలీదు. మమతకి పెళ్ళి!

అతడు ఎవరో ఎట్లా ఉంటాడో తెలీదు. తల్లికి తెలియకుండానే కూతురి పెళ్ళి ఏర్పాట్లన్నీ అయిపోతున్నాయి, తనవంటి దౌర్భాగ్యపుతల్లి ఇంకెవరూ ఉండరేమో! మమత ఎంతో తెలివైనపిల్ల. అన్ని పరీక్షలలోనూ ఫస్ట్ క్లాసులో పాసైంది. వందమైళ్ళ దూరపు ఊళ్ళో ఉద్యోగం చేస్తోంది.

మమత వస్తుందంటే . .చూస్తానుకదా. అని సంతోషంగానే ఉంటుంది కానీ. అంతకంటే బాధే ఎక్కువ. రాగానే "హలో మమ్మీ, బాగున్నావా?" అంటుంది.

అంతే, తన సమాధానంకోసం ఎదురు చూడకుండానే వెళ్ళిపోతుంది.

సుళ్ళు తిరుగుతున్న ఏడుపుని కళ్ళలోకి

**జ్యోతి కథల పోటీలో ప్రత్యేక బహుమతి రు. 116 పొందిన కథ!**




రాకుండా గుండె అట్టడుగు పొరల్లో అదిమి పెడుతుంది తను. మమత రాకుండా ఉంటేనే బాగుంటుంది అనిపిస్తుంది.

తండ్రీ కూతురూ సంతోషంగా కబుర్లు చెప్పుకుంటుంటే, నవ్వుకుంటుంటే, సినిమాకి వెళ్ళివస్తుంటే ఏం సంబంధం లేనిదాన్లా ఇంట్లో ఒంటరిగా ఒక మూల నిలబడిపోతుంది అంతే.

శేఖర్ తను దూరమౌటమేకాదు, తన నించీ కూతుర్ని కూడా దూరం చేశాడు. అంతా సహిస్తూ తను ఇట్లాగ బ్రతుకుతోంది.

శేఖర్ కాఫీ తాగి కారు తీసుకుని వెళ్ళిపోయాడు.

లలిత ఇల్లు సర్దటం మొదలు పెట్టింది. అతడికి ఎంత హోదా ఉన్నా అది అనుభవించే గీత లేదు. తమ ఇద్దరి మధ్య" జరిగే పోట్లాటలు అంతర్యుద్ధాలూ ఎవరి కళ్ళ ఎదుటా పడకూడదనే ఉద్దేశంతో లలిత పని మనుషుల్ని తీసేసింది. గిన్నెలు తోమి, గదులు ఊడ్చి వెళ్ళిపోతుంది ఒక పనిమనిషి. మిగిలిన పనులన్నీ లలితే చేసుకుంటుంది.

కారు ఉన్నా ఎక్కడికీ వెళ్ళదు. అతడు రమ్మనడు—లలితా వెళ్ళదు.

చుట్టుపక్కల వాళ్ళకి ఆ ఇంట్లో ఏం జరుగుతోందో, ఆ భార్యా భర్తల మధ్య ఎటువంటి సంబంధం ఉందో అర్థంకాదు.

"అతడు ఇల్లు సర్దు అనేసి వెళ్ళి

-యాడు. నేనెందుకు ఇల్లు సర్దాలి ?" అనుకుంది లలిత. మనసులో కల్లోలం రేగుతోంది.

సర్దుతున్న పని వదిలేసివచ్చి వరండాలో కుర్చీలో కూర్చుంది.

మమతకి పెళ్ళి!

తను వివాహం చేసుకుని, దెబ్బతిని, ఫలితాన్ని ఇంతచేదుగా అనుభవిస్తున్నా కూడా మమతకి త్వరగా పెళ్ళి చేస్తే బాగుంటుందను అనుకుంది.

శేఖర్ కి చదువుకున్న భార్య అంటే ద్వేషమైనా కూతుర్ని చదివించాడు. పెళ్ళికి తొందర పడకుండా ఉద్యోగం చేయనిచ్చాడు.

ఇప్పుడు ఈ 'ఎరేంజ్డ్ మారేజ్'లో మమత సుఖపడుతుందా ?

ప్రేమ వివాహం చేసుకుని కూడా తను సుఖపడలేక పోయింది.

చిన్నప్పుడు, ఏమీ తెలియని వయసులో పెళ్ళి ఐపోతేనే సుఖమేమో !

ఐనా మమత ఎప్పుడూ తండ్రి మాటని కాదనదు.

వాళ్ళిద్దరికీ అంత సఖ్యత, అంత ప్రేమ. మమత మాటనికూడా అతడు కాదనడు. ఏది కోరితే అది వెంటనే తెచ్చిపెడతాడు. శేఖర్ ఎటువంటి అబ్బాయిని నిర్ణయించాడో మమతకోసం!

ఎంత నిర్లిప్తంగా ఉందామనుకున్నా కుతూహలం రేగుతోంది.

ఆపిన పని పూర్తి చెయ్యాలని లోపలకి వెళ్ళింది లలిత. షోకేస్ మీద ఉన్న ఫోటో మీద దృష్టి నిలిచి పోయింది. ఆ ఫోటో శేఖర్ ది. ఇప్పుడు బట్టతల, చిక్కిపోయిన మొహం, గుంటలుపడిన కళ్ళు, అనారోగ్యంగా కనిపిస్తున్నాడు కానీ అప్పుడు ఆరోగ్యంగా, తెల్లగా, పొడుగ్గా, అందంగా ఉండేవాడు.

o o o

'ఇతడు తనని ప్రేమిస్తే!'

'ఇతడు తనను పెళ్ళి చేసుకుంటే!'

'చాలు. తన జీవితం ధన్యమైపోతుంది' అనుకుంది అప్పుడు.

చంద్రశేఖర్ తన స్నేహితురాలు స్వప్నకి అన్నయ్య. తను బి. ఎ. చదువుతూండేది. వాళ్ళింటికి వెడితే కల్పించుకుని మాట్లాడేవాడు. రెండు సార్లు ముగ్గురూ కలిసి సినిమాకి వెళ్ళారు. వాళ్ళింట్లో కబుర్లు చెప్తూ కూచుంటే బాగా ఆలశ్యమైపోయింది. ఒక రోజు సాయంత్రం అతడు ఇంటి దాకా వచ్చాడు సాయం.

అతడి చూపుల్లో, మాటల్లో అతడికి తనంటే బాగా యిష్టం అని తెలిసిపోతోంది.

అతడు ఇంజనీరింగ్ పాసయి ఉద్యోగంలో వున్నాడు.

చూడటానికి బాగుంటాడు. తనంటే యిష్టపడుతున్నాడు. మంచి కుటుంబం. ఇంకేం కావాలి!

అతడిపై ప్రేమని పెంచుకుంది

"ఇంత కంటే మంచిసంబంధమే వస్తుంది" అన్నారు అన్నయ్యలు, తండ్రి.

ఐనా లలిత ఒప్పుకోలేదు. అతడినే చేసుకుంటాను అంది.

"తామిద్దరూ ప్రేమించుతున్నారు. అంతకంటే ఎక్కువ ఏంకావాలి!" అని అడిగింది.

"సరే! నీ యిష్టం" అన్నారు. పెళ్ళి చేసేశారు తల్లిదండ్రులు.

తనది 'ప్రేమ వివాహం' అని గర్వంగా వుండేది లలితకి.

రెండేళ్ళు తెలియకుండానే ఆనందంగా గడచిపోయాయి.

"అజంతా శిల్ప సుందరివి నువ్వు" అనేవారు.

ఏ మాత్రం ఎడబాటును కూడా సహించలేక పోయేవాడు.

ఒకరి కోసం ఒకరు తహతహలాడిపోయేవాడు.

యవ్వన మెంత మధురమైందో అంత చేదు కూడా తినిపిస్తుంది. అనిపించేది ఏ కారణం చేతనైనా అతడికి దూరంగా వుండాల్సి వస్తే. మమత పుట్టినప్పుడు అతడి

విడిచి ఐదు నెలలు పుట్టింటిలో వుండక తప్ప లేదు. అప్పుడే అతడికి దూరపు ఊళ్ళో కంపెనీ ఉద్యోగం వచ్చింది—బంగళా ఇల్లు, కారూ, హోదా పెరిగింది.

కంపెనీ వాళ్ళు అతడిని ఫారిన్ పంపించారు. అతడు అక్కడ ఏడాది వుండి ఇండియాకి తిరిగి వచ్చాడు. కానీ చాలా మారిపోయాడు.

పరిసరాలు, పరిస్థితులు మనుషుల్ని కొంత వరకు మాత్రమే మార్చగలవుగానీ స్వభావాన్ని మార్చలేవు. బలహీనమైన మనసు కల వాళ్ళు, ఉదాత్తమైన భావాలు లేని వాళ్ళూ గాలి వాటంగా మారిపోతారు.

అమెరికాలో తాగటం నేర్చుకున్న అతడు భార్యని ఒక మనిషిగా అదరించాలని ఆమె హక్కుల్ని గౌరవించాలని ఎందుకు తెలుసుకోలేదో!

క్లబ్‌లో పరిచయమైన 'మృణాళి'ని ఆకర్షణలో పడిపోయాడు.

దోవ తప్పాడు.

"మీ ఆయన్ని అదుపులో పెట్టుకో!" అన్నారు స్నేహితులు.

"ఒక ఆడపిల్లతో స్నేహం వున్నంత మాత్రాన అసూయపడే మామూలు ఆడదాన్ని కాదు నేను" అంది లలిత.

కానీ ఒక రోజు అతడు తాగిన మైకంలో తనని కౌగలించుకుని "మృణా" అంటూ ముద్దు పెట్టుకుంటుంటే భరించలేక పోయింది· అతడిని విదిలించుకుని వేరే గదిలోకి పారిపోయి తలుపులు వేసుకుంది.

అతడు తనని ప్రేమించాడనుకుని పెళ్ళి చేసుకుంది అతణ్ణి.

తన యవ్వనం అనుభవించాక, కూతురు పుట్టాక అతడికి తన ప్రేమ అవసరం లేక పోయింది. అజంతా శిల్పం విరిగి, ముక్కలయింది.

ఇది తన ప్రేమకి, యవ్వనానికి, వ్యక్తిత్వానికి అవమానం! అవమానంతో బాటు అసూయా, ద్వేషం దహించివేస్తున్నాయి.

అతడు పిలిచినా గదిలోకి వెళ్ళటం మానేసింది

వంట చేసేది మిగతా పనులన్నీ చేసేది.

తనకి హక్కు వున్నట్లు, ఆ హక్కు వదులుకోవటం యిష్టం లేనట్లు రాత్రి పిలిచేవాడు. లలిత వెళ్ళేది కాదు. కోపంతో వచ్చి కొట్టాడు.

ఐనా లలిత లొంగ లేదు అతడి గదిలో అడుగు పెట్టేదికాదు.

అతడిలో సంస్కారం లేదని ఆలశ్యంగా అర్థమయింది.

కొన్నాళ్ళు అట్లా గడిచాక అతడిప్రియురాలు అతణ్ణి రావద్దంది.

ఆవిడకి పెళ్ళి అయింది. భర్త అభ్యంతర పెట్టాడుట.

లలితకి పెళ్ళిలో ఇచ్చిన నెక్లెస్‌ని ఆవిడకి కానుకగా ఇచ్చాడు.

లలిత చూస్తూ ఊరుకుంది.

మృణాళిని ఇతడిని వదిలేసినప్పటి నుంచీ ఇతడికి తాగుడు ఎక్కువైంది.

లలిత ఇంక ఊరుకోలేక పోయింది ఎప్పుడూ తాగి గదిలోపడి ఉండేవాడు

భార్యగా తన కర్తవ్యం గుర్తువచ్చింది. తనంతటతనే అతడి గదిలో అడుగుపెట్టి అడు చెప్పింది.

"నా మనసు ఏనాడో చచ్చిపోయింది ఈశరీరం మీఇష్టం వచ్చినట్లు చేసుకోండి తాగుడు మాత్రం మానెయ్యండి !" అంది సీసా దాచేస్తూ.

"నువ్వు ఆలశ్యంగా వచ్చావు లలితా. నీకు ప్రేమలేదు అహం ఉంది.

నీకేకాదు నాకూ పౌరుషం ఉంది· నాకు మందుచాలు, నువ్వూవద్దు, నీ శరీరమూ వద్దు." అన్నాడు.

లలితకి ఏడుపు వచ్చింది. అప ం అసూయ, ద్వేషం కరిగిపోయాయి

"మీరు నన్ను చంపినా సరే. నేను మిమ్మల్ని తాగనివ్వను. అయిపోయిందేదో· అయిపోయింది పునర్జన్మ ఎత్తుదాం." అంది.

"వాటల్ ఇయ్యా!" అన్నాడు శేఖర్

తల అడ్డంగా ఊపింది లలిత.

శేఖర్ లేచివచ్చి బలవంతగా సీసా లాక్కొని, లలితని విసురుగా తోసేశాడు.

సీసాతెరిచి తాగుతూ లలితనిచూసి నవ్వాడు.

లలిత మాట్లాడకుండా ఇవతలకి వచ్చేసింది.

కూతురు పెద్దదవుతోంది. అన్నీ గమనిస్తోంది.

అందరి అమ్మలూ నాన్నలతో బజారుకి వెడతారు, క్లబ్ కి వెడతారు నాన్న తనని అన్నిచోట్లకీ తీసికెడతారు కానీ అమ్మని రమ్మనరు.

"అమ్మా నువ్వుకూడా క్లబ్ కి రా. పిక్చర్ ఉంది. నువ్వెందుకురావూ! అందరి మమ్మీలు వస్తారు." అనడిగింది ఒకసారి మమత.

"మీఅమ్మ ఏ అగ్రహారంలోనో పుట్టి పెరగాల్సిన పశువు. పొరపాటున నాదగ్గరికి వచ్చిపడింది." అన్నాడు.

ప్రతినెలా లిస్టురాసి పంపిస్తే, సామాన్లు ఇంటికి వస్తాయి షాప్ నించి.

తనఖర్చులన్నీ తగ్గించేసుకుంది చాలా వరకు.

భోజనం ఖర్చులు కాక బ్యూటీ ఎయిడ్, బోర్నవిటా, కేర్ ఫ్రీ, వారపత్రికలు నవలలు, చిట్ ఫండ్, పార్టీలు.... మొదలైన అలవాట్లు ఉన్నాయి. ఎంత తగ్గించుకుందామనుకున్నా మనిషిగా బ్రతకాలంటే కొన్ని అవసరాలు తీరాలి. ఈ ఇల్లు అతడిది. ఇంటిని చక్కబెడుతున్నందుకు అతడు ఇస్తున్న జీతంగా భావించవచ్చు అనుకుంది.

వంటచేసి టేబుల్ మీద అమర్చితే తినేవాడు శేఖరు. లలిత పడుకుంటే తనే వెళ్ళి వంట చేసుకుని తినివెళ్ళేవాడు. అంతే ఎందుకు చెయ్యలేదని ప్రశ్నించటం, చెయ్యమని అడగంకానీ లేవు.

ఎట్లాగ తెలుస్తాయో! ఇరుగు పొరుగు వారికీ, స్నేహితులకీ తను దాంపత్య జీవిత రహస్యాలు తెలిసిపోయాయి.



## రచయిత్రి పరిచయం

**నా కథని ప్రత్యేక బహుమతి కథలలో ఎన్నుకున్నందుకు సంతోషం.**

**ఈ సృష్టిలో మానవుడి చరిత్రని చూస్తూ ఆశ్చర్యపడటం, బాధపడటమే నాలో నిజమైన చైతన్యం. ఆ స్పందనలో ఎప్పుడో తీరిక చేసుకుని ఒక కథ రాస్తుంటాను.**

**ఇప్పుడు తెలుగు భాషలో ఏరుకుంటే చాలా మంచి కథలే దొరుకుతున్నాయని నా అభిప్రాయం.**

అందరి మొహాల్లో జాలి, ఎగతాళి. తన బ్రతుకు కొందరికి కథా కాలక్షేపం.

ఎవరింటికీ వెళ్ళటం మానేసింది. ఎవరినీ రమ్మనటంలేదు.

స్నేహితులు తగ్గిపోయారు. అదీనయమే ఎవరైనా వస్తే అతడికి విసుగూ కోపం ఎక్కువయ్యేవి. అందిన వస్తువుల్ని విసిరేసేవాడు.

మమత స్కూల్లో చేరింది.

కూతురికి సాయంత్రం చదువు చెప్పటం

మొదలు పెట్టింది లలిత.

హోమ్‌వర్క్ చేయించేది. తనకు తెలిసిన పిల్లల కథలన్నీ చెప్పేది.

అతడికి ఏం బుద్ధి పుట్టిందో మమతని తన దగ్గిరికి పిలవటం మొదలు పెట్టాడు. బజారుకి తీసికెళ్ళి అడిగిన వస్తువులన్నీ కొనిపెట్టేవాడు. తనే చదువు చెప్పేవాడు. మమత లలితదగ్గరికి రావటం మానేసింది.

చివరికి లలితకి ఆతృప్తికూడా లేకుండా పోయింది.

ఒకరోజురాత్రి తాగి తన గదిలోకి వచ్చాడు దొంగలాగ. బలవంతంచేశాడు. సహించలేక అరిచింది. కేకలుపెట్టింది.

పక్కింటాయన వచ్చాడు ఏమైంది అంటూ.

"ఎవరో గోడదూకి కిటికీదగ్గిరికి వచ్చారు కేకలువిని పారిపోయారు" అని చెప్పి తనని సమర్థించుకుంది.

ఆయన వెళ్ళిపోయాక లలితని గొడ్డుని బాదినట్లు బాదాడు.

తనకథ ఎవరూ నమ్మలేదు. భార్యాభర్తలకి పడటంలేదని తెలిసిపోయింది వాళ్ళకి.

అతను వచ్చేటప్పటికి గేటు తీసి ఉండాలి. కారు ఆపటం అతడికి చిరాకు. సరాసరి గారేజ్‌లోకి వెళ్ళిపోవాలి.

ఇంట్లో లలిత తప్ప ఎవరూ లేక పోయినా.

"తిని కూచునేవాళ్ళేకానీ ఇంట్లో ఎవరూ పనిచెయ్యరు" అంటుంటాడు.

తనమీద తనకే అసహ్యం వేసేది. వీధి గేటు ఎప్పుడూ తెరిచి ఉంచేది.

వీధిన పోయే మేకలు, గేదెలూ లోపలికి జొరబడి పూలమొక్కలు తిని వెళ్ళిపోతుంటే లలితకి చెట్లమీద శ్రద్ధ కూడా పోయింది.

మమతకి గులాబ్‌జామ్ ఇష్టం.

"మమ్మీ గులాబ్‌జామ్ చెయ్యవూ" అని అడిగింది ఒకసారి.

ఆ స్వీట్ ఇంట్లో ఉన్న వస్తువులతో తయారవదు. కోవా, నెయ్యి, పంచదార కావాలి. అతడిని అడగలేదు. లెక్క చెప్ప డం ఇష్టం లేదు. ఏం చెయ్యటం?

"మీ అమ్మకి చేతకాదు. మనం హోటల్‌కి వెడదాం పద" అని మమతని హోటల్‌కి తీసికెళ్ళాడు శేఖర్. తరచు తీసికెళ్ళే వాడు.

కూతురికి అతడు చాలా మంచివాడయ్యాడు. అమ్మకి బద్ధకం, ఏ వంటలూ రావు. తనంటే ప్రేమ లేదు. నాన్నకికూడా సుఖం లేదు. అమ్మ మంచిదికాదు అన్న అభిప్రాయం ఏర్పడిపోయింది మమతకి.

ఆ అభిప్రాయంతోనే పెరిగి పెద్దదై, ఉద్యోగస్తురాలై బయటి ఊరికి వెళ్ళి పోయింది మమత.

తనకి అందం ఉంది. చదువుంది. యవ్వనం వుంది. తెలివితేటలున్నాయి. జీవించాలన్న కాంక్ష వుంది. అందుకే పెళ్ళి చేసుకుంది....ప్రేమించి. కానీ అతను మారిపోయాడు. మేకతోలు తీసి పులి బయట పడ్డట్టు.

ఇప్పుడు తనేం చెయ్యాలి!

ఉద్యోగం చేస్తే!

భార్యాభర్తలమధ్య ఉండాల్సిన ఇచ్చిపుచ్చుకోవడం లేకపోయాక అతడి డబ్బు తనెందుకు తినాలి!

ప్రయత్నాలు చేసింది. స్కూల్లో ఉద్యోగం దొరికింది. అతను వద్దు అనలేదు. స్కూల్‌కి వెళ్ళి వస్తోంది. పదిరోజులు గడిచాయి.

ఆరోజు రాత్రి తాగటం అయ్యాక వచ్చి తన గది తలుపు తట్టాడు శేఖర్.

లలితకి ధైర్యం వచ్చింది. దేనికైనా ఎదుర్కోటానికి సిద్ధపడింది. శరీరాన్ని కోరినా సరే. అతడికి హక్కు ఉంది. అతడేమైనా చేసుకోనీ.

లొంగిపోవటానికీ,రాజీపడటానికి సిద్ధంగా ఉంది.

తలుపు తెరిచింది.

జుట్టు పట్టుకున్నాడు.

"ఎవడితోనే మాట్లాడుతున్నావ్! చాలాస్టయిల్‌గా ఉన్నాడు. కూలింగ్ గ్లాసెస్, సైడ్ ఒర్స్. ప్రేమికుణ్ణి వెతుక్కున్నావా? నాభార్యవి అని మరిచిపోకు ఇంకా నీకు విడాకులు ఇవ్వలేదు. ఎవరితోనైనా మాట్లాడావా నాచేత దెబ్బలు తప్పవు." అని కొట్టి వెళ్ళి పోయాడు.

వాతలు చూసుకుంటూ ఉండిపోయింది.

ఇతడిని తనెందుకు వదిలి పెట్టడం లేదూ!

ఏనాటికైనా మారతాడని ఆశ పడుతోందా?

తన సుఖం అతడి దగ్గరే ఉందని నమ్మకమా!

ఉద్యోగం రెండు నెలలు కూడా చేయలేకపోయింది.

అతడు తనమనసులో ఊహించుకున్న వన్నీ ఆరోపించేవాడు.

"వాడితో సినిమాకి వెళ్ళావు!"

"నీ స్నేహితులతోనేను నపుంసకుణ్ణి అని చెప్పావ్."

"అంతమంచి చీరలు కట్టుకుని ముస్తాబవుతున్నావ్, ఎవడికోసం!"

రకరకాల సాధింపులు.... వేధింపులు.

అకస్మాత్తుగా అతడిమీద కోపంపోయింది జాలివేసింది.

అతడు మనసులో ఎంతనరకం అనుభవిస్తున్నాడో అనిపించింది.

అసలిట్లా ఎందుకు జరిగింది! తప్పెవరిది? ఎక్కడుంది?

తను బాధ పడినా, జాలిపడినా పట్టించుకునే స్థితిలోలేడు శేఖర్.

ఉద్యోగం మానేసింది.

నిజమే. తన అందమూ యవ్వనవంత మైన శరీరమూ ప్రియుణ్ణి కోరుకునే అవస్థలోనే ఉండవలసింది. కానీ తన మనసు!

ఎన్నో పుస్తకాలు చదివింది. చదువుతోంది తను. వివిధ దేశాలలో, కాలాలలో స్త్రీపురుష సంబధాలు, మార్పులు గురించి వింటూనేఉంది. తెలుసుకుంటోంది.

ఐనా తనమనసులో బాధతప్ప, శరీరంలో కోరిక పుట్టటంలేదు.

అతడు....తనభర్త మంచివాడు కావాలన్న ఆవేదన, ఎందుకు మారడు అన్న తపనతప్ప ఇంకొకడువచ్చి తనని ఆనందంలో ముంచెత్తాలని కోరిక తలేత్తటంలేదసలు.

మార్పుకోసం ఎక్కడికైనా వెళ్ళాలని పించింది.

తల్లి ఆరోగ్యం, బాగుండలేదని ఉత్తరం వస్తే చూడటానికి వెళ్ళింది పుట్టింటికి. అక్కడ పరిస్థితులుచూసింది. అన్నయ్యలూ, వదినలూ బాగానే ఉన్నారుకానీ వాళ్ళ సమస్యలు, అవసరాలు, ఇబ్బందులు వాళ్ళకి ఉన్నాయి

ఆన బరువు వాళ్ళమీద పడకూడదు. పుట్టింటికి వెళ్ళటం పరిష్కారం కాదు. తిరిగి వచ్చేసింది.

తిరిగి ఇక్కడికి రాకుండా ఎక్కడికేనా వెడితే బాగుండేది. కానీ ఎక్కడికి వెడుతుంది? ఆ స్థలం ఏది?

ం ం ం

కారు చప్పుడు విని ఉలికిపడింది లలిత.

కారు సరాసరి గారేజ్‌లోకి వెళ్ళింది. మమత తండ్రితో కబుర్లు చెప్తూ నవ్వుతూ లోపలికి వచ్చింది. ఇద్దరూ కలిసి టేబుల్ మీద పెట్టి ఉన్న ఫలహారం తిన్నారు.

"మధ్యాహ్నం భోజనానికి వచ్చినప్పుడు నీకొక ముఖ్యమైన సంగతి చెప్తాను బేబీ. ఇప్పుడు టైమ్ లేదు" అంటూ హడావిడిగా వెళ్ళిపోయాడతడు.

"మమత తన గదిలోకి వెళ్ళింది. రికార్డ్ మ్యూజిక్ వినిపిస్తోంది. పుస్తకాలు చదువుకుంటూ, పాటలు వింటూ ఆ గది వదిలి రాదు మమత—తండ్రి వచ్చేదాకా.

లలిత వంట చెయ్యటానికి కిచెన్‌లోకి వెళ్ళింది. కూరలు తీసిపెట్టింది.

"నేను కూరలు తరగనా మమ్మీ"

## సమాధిలోంచి ప్రేయసి కోసం..

చూస్తున్నావా ప్రియా!
శిలమైన నా సమాధిని ..
ఏం చేయ్యమంటావ్?
పైన పారిజాతాలు కూడా
పడకుండా గాలి కెగిరిపోతున్నాయ్
పిచ్చి కుక్క....
బహుశా నా లాటిదేనేమో
ఒక్కత్తే రాత్రంతా
నా మీద . సింహాసనం మీద
రాజులా ఠీవిగా కూర్చుని
అరుస్తో వుంటుంది.
ఒంటినిండా బ్రహ్మజెముడు ముళ్లు
అవును....నేనింకా లోపల
బతికే ఉన్నాను
పిచ్చి కుక్కతో బాటు
నీ చూపులకోసం....అలాగే
భూమి పొరలకింద
మట్టిలో కల్సిపోతూ....పోతూ....
ఎముకల రంధ్రాలనిండా
నీపేర్మిమనాటి గాని బ్రమని
నింపుకుని ..
వాస్తావుకదూ!
పిచ్చికుక్క చచ్చేలోపోసారి.

తనికెళ్ళ భరణి

మమత గుమ్మంలో నిలబడి నవ్వుతోంది లలిత ఆశ్చర్యంగా చూస్తూ ఉండి పోయింది. మమత కూరలూ, చాకు తీసి కెళ్ళి టేబుల్ మీద కూచుని తరగటం మొదలుపెట్టింది.

"ఇప్పుడు నేనూ, ఫ్రెండ్సూ కలసి ఒక ఇల్లు తీసుకున్నాం. వంట మేమే చేసుకుంటాం తెలుసా.. ."

మమత చెబుతున్న కబుర్లు లలిత తలకి ఎక్కటంలేదు. లలిత ఆశ్చర్యంలోంచి ఇంకా తేరుకోలేదు. ఇది మమతేనా అనుకుంటోంది.

"మనిద్దరం పిక్చర్ కి వెళదాం. మాటినీ షోకి వెడదాం మళ్ళీ నేను సాయంత్రం ట్రెయిన్ కి వెళ్ళిపోవాలి" అంది మమత.

కెరటంం వెనక కెరటం వచ్చి తడిపినట్లు మళ్ళీ ఆశ్చర్యం. ఈసారి త్వరగా తేరుకుని "మీ డాడీ వస్తారు ఆయనతో వెళ్ళు మమతా" అంది లలిత.

"నీకు నామీద కోపంకదూ-ఔను. తప్పకుండా కోపం ఉంటుంది. నాకు ఇన్ని రోజులూ తెలీదు. ఆడది ఏమిటో! భార్యాభర్తల సంబంధాలు ఏమిటో! ఏమీ తెలీక నిన్ను దూరం చేసుకున్నాను. డాడీకి నేనంటే ప్రేమ అనుకున్నాను. నిన్నెంత బాధ పెట్టానో ఇప్పుడు ఊహించగలుగుతున్నాను...."

ఎండిన నేలమీద వాన చినుకుల్లాగ ఎక్కడనించో సంతోషం తన ఆరిపోయిన మనసు మీద బిందువుల్లా రాలి ఇంకిపోతోంది. మాట్లాడలేక పోతోంది లలిత.

"డాడీతో వద్దు, మనిద్దరం వెడదాం రావూ...." మళ్ళీ అడిగింది మమత. మరిగి మరిగి నీళ్ళు పైకి ఎగసి మూతని తోసేసినట్లు దుఃఖం మనసుని ఛేదించివచ్చి కళ్ళని తడిపేసింది.

మమత లేచి వచ్చి తల్లి చీరచెంగు తీసుకుని కళ్ళుతుడిచి, సిగ్గుపడుతున్న లలిత బుగ్గమీద ముద్దు పెట్టుకుంది.

o o o o

"హి ఈజ్ ది బ్రైటెస్ట్ బోయ్ ఇన్ ఆంధ్రప్రదేశ్. స్టేట్స్ వెళ్ళివచ్చాడు. నాలుగు వేలుజీతం. బాంబేలోప్లాట్ లో ఉంటున్నాడు. సాయంత్రం మనింటికి వస్తారు. నీకు తప్పకుండా నచ్చుతాడు. ప



"ఎర్రమల్లెలు"లో సాయిచంద్, రంగనాథ్, పుష్పకుమారి

సినిమాహాలుకి తీసుకుపోని పర్సనాలిటీ,కట్నం వద్దన్నారు వాళ్ళకి చాదస్తాలులేవు మీ ఇంటికి కావలసిన సామాను కారుతో సహా అన్నీ ఇస్తానన్నాను నేను"

శేఖర్ భోజనం చేస్తూ మమతకి చెప్తున్నాడు

"మీరే అన్నీ డిసైడ్ చేశారా డాడీ" నవ్వుతూ అంది మమత

"అఫ్‌కోర్స్ నీకు అబ్బాయి నచ్చాలనుకో అదిమాత్రం నీకే వదిలేశాను ఐనా నీకు నచ్చుతాడని నాకు తెలుసు" అతడి కళ్ళలో, గర్వం, సంతోషం "మీరు అనవసరంగా శ్రమపడ్డారు డాడీ" స్పష్టంగా నవ్వుతూనే అంది మమత

"నేను పెళ్ళి చేసుకోను డాడీ చేసుకున్నా ఎరేంజ్డ్ మారేజ్ చేసుకోను" అంది శేఖర్ కోపాన్ని అదుపులో పెట్టుకోలేక పోతున్నాడు ఐనా నిగ్రహించుకుని "ఎందుకు పెళ్ళి చేసుకోవూ! ఈ సంబంధంలో నీకు నచ్చని విషయమేముంది ఎరేంజ్డ్ ఐతే మాత్రం లోటు ఉండేకదా చూడ కుండానే కాదనకు బేబీ" అన్నాడు

"చూడ అవసరంలేదు డాడీ డబ్బు [illegible] అని [illegible] ఉంది డబ్బు [illegible] వాళ్ళకి జీవితపు విలువలు తెలియవు వస్తువులు కొనగలరుకానీ ఆనందాన్ని అనుభవించటం తెలీదు వాళ్ళకి"

"ఎరేంజ్డ్ మారేజ్ అనగానే నేను మన సంప్రదాయాన్ననుసరించి నడుస్తానను కుంటారు డాడీ అంటే అత్తమామలు ఇల్‌ట్రీట్ చేసినా పడిఉంటానని, భర్త ఎంతటి వ్యసనపరుడైనా దాసోహ మంటానని, తిండి తింటూ పిల్లల్ని కంటూ అట్లా ఉండలేను డాడీ నేను అట్లాపడి ఉండాల్సిన అవసరంలేదు నాకు నాకు ఇష్టమైతేనే, ఇష్టమైనంతమంది పిల్లల్ని కంటాను నేను నా జాబ్‌లో పైకి వెళ్ళగల అవకాశాల్ని వదులుకోను నేను నాకు సోషల్‌సర్వీస్ చెయ్యాలనిపిస్తే కుటుంబ బంధాలు అడ్డురాకూడదు వీటన్నిటికీ ఇష్టపడే వాడు దొరికితేనే నేను పెళ్ళి చేసుకుంటాను అంతవరకూ ఎదురు చూస్తాను లేకపోతే పెళ్ళి కాకపోయినా ఫరవా లేదు—" అంది

మమత మొహంలో భావప్రకటనలో మార్పులేదు అదేనవ్వు

శేఖర్ తింటున్న కంచాన్ని విసురుగా తోసేశాడు ఖళ్ళుమని చప్పుడైంది చెయ్యి కడుక్కుని కారుఎక్కి వెళ్ళిపోయాడు

లలిత నిశ్చేష్టురాలైంది. శ్రీ మనసు భయంతో వణుకుతోంది.

"ఫరవాలేదు మమ్మీ. ఏంకాదు. నువ్వు భోజనం చేసి రా." అని మమత తన గదిలోకి వెళ్ళిపోయింది.

లలిత భోజనమైంది అనిపించుకున్నట్లు తిని, గన్నెలుసర్ది మమత గదిలోకి వెళ్ళింది. మమత ఏదో ఆలోచిస్తూ నవ్వింది.

కూతురి పక్కన కూర్చుంది లలిత. ఎన్నో మాట్లాడాలి, ఎన్నో చెప్పాలని ఆరాటం "భార్యాభర్తలుకలిసి ఆనందంగా బ్రతకలేక పోవటమంత దురదృష్టం వేరొకటిలేదు. కానీ పెళ్ళి చేసుకోను అంటే ఆ ౖఒతుక్కి అర్థంలేదు బేబీ.

ఆడదానికి ఉద్యోగం ముఖ్యంకాదు. భర్త, పిల్లలూ! లోకంలో మగవాళ్ళంతా దుర్మార్గులు కారు." అంది.

"ఆ నీతులు ఈకాలానికి వర్తించవు మమ్మీ. ఆ సంప్రదాయానికి బూజుపట్టేసింది. ఆ ప్రకారం స్త్రీ జీవితానందం భర్త ప్రవర్తనమీద, దయాదాక్షిణ్యాల మీద ఆధారపడి ఉంది. భర్త మంచివాడు కాక పోతే ఆస్త్రీకి జీవితమంతా నరకమే.

మంచివాడంటే ఏమిటి ? స్త్రీ స్వంత ఆలోచనా వ్యక్తిత్వం లేకుండా, భర్త ఆలోచన ప్రకారం. భర్తకి అనుగుణంగా ప్రవర్తిస్తేనే కాస్త సుఖంగా ఉంటోంది. చదువు, వ్యక్తిత్వం ఉన్న స్త్రీ ఈ నాటి వ్యవస్థలో సుఖపడలేక పోతోంది. తన శక్తికి మించిన పోరాటాన్ని సాగిస్తోంది. ఓడిపోతోంది. ఎందుకు,

పురుషుడి అహంకారం కారణం! పురుషుడు ఎక్కువ, స్త్రీ తక్కువ, అనే భావం బలంగా పాతుకు పోవటమే కారణం.

స్త్రీ ఇంకొకరి దయాదాక్షిణ్యాల మీద ఎందుకు ఆధారపడాలి!

తనజీవితం తను దిద్దుకోవాలి. తన ఆనందం తను సాధించుకోవాలి."

"కానీ ఎట్లాగ ?" తల్లి కూతుర్ని ప్రశ్నించింది.

"అది ఒక పోరాటం. ఒక తపస్సు." మమత మొహంలో అదేనవ్వు, కళ్ళలో సరికొత్తగా చేరిన కాంతి. చూపులు భవిష్యత్తులో ఒక సుందరదృశ్యాన్ని చూస్తున్నాయి. రెండు నిముషాలు మౌనాన్ని ఛేదిస్తూ "నువ్వెవరినైనా ప్రేమించావా మమతా." అని అడిగింది లలిత. కంఠంలో ఆర్ద్రతని నింపుతూ.

"ప్రేమించటం అంత తేలికకాదు మమ్మీ. విశ్వాసపాత్రుడైన వ్యక్తి కావాలి. జీవితం పట్ల, ఇంకా అనేక ప్రాపంచిక విషయాల పట్ల ఇద్దరినమ్మకాలూ ఒకటి కావాలి. మీకాలంవాళ్ళ ప్రేమకథలు వింటే నవ్వు వస్తుంది. వయసులో శారీరికాకర్షణని ప్రేమగా భ్రమపడి పెళ్ళి చేసుకునేవారు


తరవాత మనవ్యవస్థలో ఉన్న పురుషాధిక్యతని సహించలేక భర్తని చెడ్డవాడిగా; తాముత్యాగం చేసిన బాధాజీవులుగా ఊహించుకుని ఎవరికీ తృప్తి లేకుండా జీవిస్తున్నారు. ఆవిలువలు మారిపోవాలి.

"అంటే !"

"పురుషుడి ఆధిక్యతని అంగీకరించిన ఆ వ్యవస్థలో స్త్రీ సుఖపడటానికి అవకాశం లేదు. వ్యక్తిత్వాన్ని, ఆనందాన్ని కోరుకోవటం నేతి బీరకాయలోంచి నేతిని తియ్యటంలాంటిది. స్త్రీ సుఖపడాలంటే స్త్రీ పురుషులిద్దరూ సమానులే అనే ప్రాతిపదిక మీద మన వ్యవస్థ ఏర్పడాలి,

ఇన్నాళ్ళలాగ స్త్రీ ఇంట్లో తిని కోర్చోవటం సాగదు. తన వ్యక్తిత్వాన్ని, స్వతంత్రాన్ని ఆనందాన్ని రక్షించుకోవటంకోసం నిరంతరం శ్రమిస్తూ పోరాటం సాగించాలి.

పెళ్ళి, భర్తతప్ప స్త్రీకి గత్యంతరంలేదు అని నమ్మినన్నాళ్ళూ స్త్రీకి విముక్తి లేదు. స్త్రీకి పురుషుడెంత అవసమో, పురుషుడికి స్త్రీ కూడా అంత అవసరం ఉంది.



"ఇల్లాలు" చిత్ర నిర్మాత బాబును సత్కరిస్తున్న లక్ష్మీచిత్ర కూరకృష్ణ

స్త్రీకి శీలం ప్రాణంకంటె ఎక్కువ అని చెప్పి, సంఘం పురుషుడి తప్పుకి స్త్రీకి శిక్ష వేసినన్నాళ్ళూ స్త్రీకి విముక్తిలేదు, జీవితంలో సుఖపడే యోగంలేదు స్త్రీ ఒక తల్లిగా భార్యగా మాత్రమే కాకుండా తను ఒక పరిపూర్ణ వ్యక్తిగా జీవించాలని కోరుకున్నప్పుడే, ఆపాత విలువలలోంచి బయటికి వస్తేనే సుఖపడగలదు ధైర్యం కావాలి అంతులేని ధైర్యం ఉండాలి

ఈ విషయాలే మాట్లాడి మాట్లాడి సాయంత్రం వెళ్ళిపోయింది మమత

సురక్షితమైన ఇల్లు వదిలి తుఫానలోకి నిబిడ గాఢాంధకారంలోకి తన మమత వెళ్ళిపోయినట్లు బాధ, అనుభూతీ లలితలో

శేఖర్ ఇంటికి రాలేదు వేళదాటి అతడెక్కడికి వెళ్ళాడు? ఏం చేస్తున్నాడో? ఆ పెళ్ళి వారికి క్షమార్పణ చెప్పుకోవాలి, అతడి అహంకారం దెబ్బతింది ఏ అఘాయిత్యమూ చెయ్యడు కదా! అతడు ఇంటికి వస్తేబాగుండును

మమత పెళ్ళి చేసుకుంటుందా? లేదా? తను కోరుకున్నటువంటి పురుషుడు ఉంటాడా అని అడిగి నవ్వింది ఏం చేస్తుందో! ఏమౌతుందో! ఇళ్ళు ఎందుకిట్లా కూలిపోతున్నాయి, కాలిపోతున్నాయి కారణం ఎవరు? లోపం ఎక్కడుంది? సవరించేవారులేరా?]

మమత చెప్పినదే సత్యమా? స్త్రీ పరిపూర్ణ వ్యక్తిత్వం కోరుకుంటే వివాహం తరవాతే వస్తుంది శీలానికి ప్రాముఖ్యత నశిస్తుంది జీవితానందమే ముఖ్యమౌతుంది విలువలు మారిపోతాయి, ఐతే లోకం తలక్రిందులవుతుందా!

లలితకి భయం వేసింది ఎదురుగా శేఖర్ నిలబడి ఉన్నాడు ఎప్పుడో వచ్చాడో! అతడి కళ్ళు ఎర్రగా ఉండి భయం కలిగిస్తున్నాయ్—పిడికిలి బిగించి ఉంది కోపంతో ఊగిపోతూ

"దానికి నువ్వేం నేర్పించావ్! ఏం చెప్పావ్! నామాట కాదంది" అన్నాడు

తాగివచ్చాడని తెలిసిపోతోంది అతడికి తెలిసినమార్గం అదొకటే జీవితాన్ని

ఎదుర్కోటానికి! లలితకి అసహ్యం వేసింది, తెగింపు వచ్చింది.

ఈలోకం ఏమీ ఐపోదు ఎన్ని అక్రమాల్ని ఘోరాలని చూసిందో ఇప్పటిదాకా!

అతడిని తిరస్కారంగా చూస్తూ అంది.

"దానికి నేనేం నేర్పించలేదు, దానికి నేనేం నేర్పించగలను!

అదే నాకు నేర్పించి వెళ్ళింది. నాకళ్ళు తెరిపించి వెళ్ళింది.

అది నాలాగ ఏడుస్తూ బానిస బతుకు బ్రతకదు.

ఆడది అంటే మనిషే నన్న జ్ఞానం ఉన్నవాడినే భర్తగా ఎన్నుకుంటుంది.

అట్లాగ ప్రవర్తిస్తేనే కాపరం చేస్తుంది. నాలాగ కుక్కబ్రతుకు బ్రతకదు నాది ప్రేమవివాహం అని చెప్పుకోవటం ప్రేమకే అవమానం.

జీవితంలో ఏం మిగిలింది, ఏంచేశానూ అంటే జవాబులు ఉండాలి

నేనేం చేశాను ? ఎవరికోసం బ్రతికాను ?

నాకోసం బ్రతలేదు.

మీకోసంమూకాదు మీకు నేనే అవసరం లేదు. కూతురి కోసమూకాదు. మరి ఎవరి కోసం ! ఏడటంకోసమా !

ఇన్నాళ్ళూ నాశక్తిని, ఒర్పుని ఒకడి నిష్ప్రయోజనమైన అహాన్ని పోషించటానికి ధారపోశాను. తలుచుకుంటే ఇప్పుడు నాకే ఆశ్చర్యంగా ఉంది. అంత కంటే అనాధలకి సేవచేసినా నయమే. పిల్లలకి పాఠాలుచెప్పినా, భక్తిమార్గంలోపడినా మంచిదే. జీవితానికి సమాధానం దొరుకుతుంది. సమాధానం లేనిది ప్రేమించలేని మగవాడికి భార్య కావటం.

మమత ఎందుకు పెళ్ళి చేసుకోనంది ? మీమాట కాదంది? అన్యోన్యత, అవగాహన ఉన్న తల్లిదండ్రుల్ని కలిగి ఉన్న పిల్ల లెవ్వరూ అట్లాగ అనరు. మమత అట్లాగనటానికి కారణం తల్లిదండ్రుల జీవితంలో ఏర్పడిన అపశృతి.

అహంకారంతో నిండిన పురుషుడు తనకి ఆనందం ఇవ్వలేడని తెలుసుకుని వెళ్ళిపోయింది. తన ఆనందం తనే వెదుక్కోవాలని ఈ ఇల్లు విడిచి ప్రపంచంలోకి పోరాటం సాగించటానికి వెళ్ళిపోయింది.

బాధని, ఏడుపునీ నిగ్రహించుకుంటూ ఒక క్షణం ఆగింది లలిత.

శేఖర్ లలితనే చూస్తున్నాడు. అతడి గుప్పిడి పట్టు సడలిపోతోంది.

లలిత అతడిని తీక్షణంగా చూస్తూ అంది.

"చెప్పండి. నౌ ఆర్ నెవర్. నేనొక నిర్ణయానికి వచ్చేశాను. మీకు నేను కావాలో అక్కర్లేదో తేల్చి చెప్పెయ్యండి. భర్త ననే అధికారంతో గాక హృదయమున్న మనిషిగా బ్రతకగలరో లేదో చెప్పండి. లేకపోతే వెళ్ళిపోతాను. ఎక్కడికి వెడతానో, ఏంచేస్తానో చెప్పడం అనవసరం. ఇన్నాళ్ళూ చేసిన తప్పుకి నిష్కృతి చేసుకుంటాను"

"వెళ్ళకు లలితా" అని అతడు ఒక్కమాట అంటే ఇరవై ఏళ్ళనుంచి పెరుగుతున్న తిరస్కారం త్రుటిలో కరిగిపోతుంది. లలిత అతడి మొహంలోకే చూస్తోంది.

అతడికి ఇంకా నమ్మకం కలగటంలేదు.

మమత తన అహంకారంమీద దెబ్బ కొట్టింది.

కానీ లలిత! పాతికేళ్ళనించీ పడి ఉన్న లలిత!

ఇంటిని విడిచి వెళుతుందంటే అతడు నమ్మలేకుండా ఉన్నాడు.

లలిత అతడినే చూస్తోంది. అతడి సమాధానం కోసం ఆగింది.

పురుషుడు ఇంకా అహంకారాన్ని వదలడా ?

తను మానసికంగా పతనమై, భార్యాబిడ్డల్ని దుఃఖానికి గురిచేస్తూ, సుఖశాంతులకి దూరం చేస్తూ వివాహవ్యవస్థ విచ్ఛిత్తికి దారి తీస్తున్నాడు.

ఇప్పుడైనా తన అహంకారం వీడడా?

అతడి సమాధానం ఏమిటి?

లలిత అతడినే చూస్తోంది. ❀